

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఇదిగో నా సభ్యత్వం!

- సభ్యత్వ నమోదు ప్రారంభించిన చంద్రబాబు
- తన పేరును రెన్యువల్ చేసుకున్న అగ్రనేత

2

# తెలుగుజాతి చిరునామా.. టీడీపీ!







- పార్టీ ఆవిర్భావంతోనే తెలుగుజాతికి గుర్తింపు, గౌరవం
- సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆరే మనకు స్ఫూర్తి
- టీడీపీ.. ఓ రాజకీయ యూనివర్సిటీ
- ఏ పార్టీ ముఖ్య నేతకైనా మూలాలు టీడీపీలోనే
- టీడీపీ పనైపోయిందన్న వారి పనే అయిపోయింది
- మొన్న జరిగింది ఎన్నికలు కాదు... రాక్షసుడితో యుద్ధం
- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతాం...
- కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తాం
- ఇసుక, మద్యంలో ఎవరూ తలదూర్చొద్దు
- ఎవరు తప్పుచేసినా మొత్తం పార్టీకి చెడ్డపేరు
- ఎమ్మార్పీ రేట్లకు మించి మద్యం విక్రయిస్తే చర్యలే
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- కేంద్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదు ప్రారంభం
- తొలి సభ్యత్వం స్వీకరించిన సీఎం చంద్రబాబు

3 లో

## పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం!



- అమెరికా పర్యటనకు మంత్రి లోకేష్
- శాన్‌ఫ్రాన్సిస్కోలో అపూర్వ స్వాగతం
- ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన ఐటి సర్వ్, ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు

2

## రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోండి

- కార్యకర్తలకు మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపు
- కార్యకర్తల సంక్షేమానికి రూ.కోట్లు ఖర్చుపెట్టిన చరిత్ర టీడీపీది
- కొత్త సభ్యత్వం, పునరుద్ధరణకు వాట్సాప్, ఆన్‌లైన్‌లోనూ సౌకర్యం
- సభ్యత్వంతో రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్య, ఉద్యోగ, ఆరోగ్య సదుపాయం

4

## ఏఐ అండగా.. ఆకాశమే హద్దుగా!

- అవకాశాల వినియోగంతో శరవేగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- ప్రతి వందరోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేస్తున్నాం
- పీ-4 విధానాల అమలుతో పేదరిక నిర్మూలనకు కృషి
- శాన్‌ఫ్రాన్సిస్కో పారిశ్రామికవేత్తల సమావేశంలో మంత్రి లోకేష్



- వివరాలు 4 లో..



## ఏపీలో చంద్రబాబు నేతృత్వాన.. పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్!

- సరైన ప్రతిపాదనలతో వస్తే వెనువెంటనే అనుమతులు, ప్రోత్సాహకాలు
- అమెరికన్ సంస్థలకు మంత్రి లోకేష్ పిలుపు
- బోసన్ మోటార్స్ ఇంటెలిజెంట్ లైట్ ఎలక్ట్రికల్ వెహికల్‌ను ఆవిష్కరించిన మంత్రి

5 లో

## రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటక యాత్రలు

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పుణ్యక్షేత్రాల సందర్శన యాత్రతో శ్రీకారం
- అసెంబ్లీలో శాసనసభ్యుల సూచనల మేరకు ఏర్పాటు చేశామన్న మంత్రి దుర్గేష్
- వచ్చే ఏప్రిల్ నుంచి కొత్త టూరిజం పాలసీ

7 లో

## వైసీపీ మూలాలు అవినీతిమయం

- నీచరాజకీయాలే డబ్బుపిచ్చి జగన్ నైజం
- అతి మంచితనం, అతి నిజాయితీ అంటూ సాక్షిలో డబ్బా రాతలు
- 2004లో రూ.1.7 కోట్ల ఆస్తి, నేడు రూ.8 లక్షల కోట్లకు ఎలా పెరిగింది
- ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మండిపాటు



- వివరాలు 7 లో..

## ఇంధన సర్దుబాటు ఛార్జీల పాపం జగన్‌రెడ్డిదే

- ప్రజల మెడకు ఉరితాళ్లుగా గత ఐదేళ్ల పాపాలు
- జగన్ హయాంలోనే వసూలుకు అనుమతి కోరిన డిస్కంలు
- వాయిదాలు వేస్తూ తాజాగా ఈఆర్సీ నిర్ణయం
- ధ్వజమెత్తిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



- వివరాలు 6లో..

## జగన్ నైజం దేశమంతటికీ తెలిసింది

- తల్లి, కొడుకుల మధ్య ఆస్తుల ఎండీయూనా..
- మంత్రి నిమ్మల రామానాయుడు విసుర్లు
- ఆ కుటుంబ వివాదంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం టీడీపీకి లేదని స్పష్టీకరణ
- ఉచిత ఇసుకలో నేతల జోక్యం వద్దని హితవు



- వివరాలు 8 లో..

# ఇదిగో నా సభ్యత్వం!



- సభ్యత్వ నమోదు ప్రారంభించిన చంద్రబాబు
- తన పేరును రెన్యువల్ చేసుకున్న అగ్రనేత

అమరావతి (చైతన్య రథం): ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తెదేపా అధినేత చంద్రబాబు నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి తన సభ్యత్వాన్ని సీఎం పునరుద్ధరించుకున్నారు.

రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.వంద చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.పది వేలు అందించనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని చంద్రబాబు కోరారు.

## సరస్వతి పవర్ భూముల్లో
# అధికారుల సర్వే

- ఉప ముఖ్యమంత్రి పవన్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



అమరావతి(చైతన్యరథం): సరస్వతి పవర్‌సంస్థ భూముల్లో ప్రభుత్వ, అటవీ భూములున్నాయా... అనే విషయం నిగ్గు తేల్చేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఈ భూముల వ్యవహారంపై డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీశాఖ భూములు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటి విస్తీర్ణం ఎంత ఉందో తెలుపుతూ నివేదిక ఇవ్వాలని అటవీ పర్యావరణ శాఖ అధికారులను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది శనివారం దాచేపల్లి, మాచవరం మండలాల్లో సర్వే నిర్వహించారు.

సరస్వతి పవర్ సంస్థకు ఉన్న 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే సమాచారం వెలుగు చూసిన నేపథ్యంలో అధికార యంత్రాంగంతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో జలవనరులు, ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు అటవీ భూముల అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. వాగులు, వంకలు, కొండలు ఆ భూముల్లో ఉన్నందున పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులనూ ఉప ముఖ్యమంత్రి కోరారు.

ఈ భూముల విషయంలో జగన్ రెడ్డి, ఆయన సోదరి షర్మిల మధ్య తీవ్రస్థాయిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే.

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం!



- అమెరికా పర్యటనకు మంత్రి లోకేష్
- శాన్‌ఫ్రాన్సిస్కోలో అపూర్వ స్వాగతం
- ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన ఐటి సర్వ్, ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు

శాన్‌ఫ్రాన్సిస్కో(చైతన్యరథం): పెట్టు బడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికా పర్యట నకు వెళ్లిన విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు ఆ దేశంలోని శాన్‌ఫ్రాన్సిస్కో నగ రంలో అక్కడి తెలుగు ప్రముఖులు, తెలుగు దేశం పార్టీ అభిమానులు ఘనస్వాగతం పలికారు. భారతదేశ ఐటీ రంగంలో హైద రాబాద్ హైటెక్ సిటీ పేరుచెప్పగానే చంద్ర బాబు గుర్తుకువస్తారు. 2000 సంవత్సరం లోనే విజన్ 2020 పేరుతో ఐటీ రంగం సాధించబోయే అభివృద్ధిని అంచనా వేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తున్న ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు అహర్నిశలు శ్రమి స్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా పర్యటనలో భాగంగా శాన్‌ఫ్రాన్సిస్కో చేరుకున్న మంత్రి లోకేష్‌కు విమానా శ్రయంలో స్వాగతం పలికేందుకు టీడీపీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

ఏపీలో ఎన్డీఏ కూటమి 'అఖండ'విజయం సాధించిన తర్వాత తొలి సారిగా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నా రు. అక్టోబర్ 25నుంచి నవంబర్ 1వ తేదీ వరకు మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటి స్తారు. ఈనెల 29న లాస్ వేగాస్ నగరం లో జరగనున్న ఐటీ సర్వీస్ సినర్జీ' 9వ సద స్సుకు హాజరుకానున్నారు. 31న అట్లాం టాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో లోకేష్ పాల్గొంటారు. ఎన్నారై టీడీపీ యూ ఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి, ఎన్నారై టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ సాగర్ దొడ్డపనేని,స్థానిక టీడీపీనేతలు శశి దొప్పల పూడి, శ్రీకాంత్ దొడ్డపనేని, టీడీపీ జోనల్ ఇన్‌చార్జి రవి మందలపు,ఐటి సర్వ్ ప్రతినిధులు వినోద్ ఉప్పు,సతీష్ మందువ, సురేష్ మానుకొండ ఎయిర్ పోర్టులో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు.



ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి
సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

విజనరీ లీడర్ మన చంద్రన్న




పోలవరం - నదుల అనుసంధానం

కరువురహిత ఆంధ్రప్రదేశ్

1. పోలవరం - పట్టిసీమ - పురుషోత్తమపట్నం-పెన్నా-బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌తో గోదావరి అనుసంధానం
2. 2014-19 మధ్య 72% పూర్తయిన పోలవరం - 2019-24 మధ్య 3.84% మాత్రమే నిర్మాణం
3. రూ.1600 కోట్లతో నిర్మించిన పట్టిసీమ ద్వారా రూ.40 వేల కోట్ల ధాన్యం ఉత్పత్తి
4. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై రూ.68 వేల కోట్లు ఖర్చు
5. 2019-24 మధ్య జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.32 వేల కోట్లు మాత్రమే.
6. 2019లో చంద్రబాబు ప్రభుత్వం తిరిగి వచ్చి వుంటే ఇప్పటికే పోలవరం... నదుల అనుసంధానం పూర్తి అయ్యేది.
7. పెన్నా... బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌తో గోదావరి అనుసంధానమై రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం కరువురహిత జిల్లాలయ్యేవి.
8. పురుషోత్తమపట్నం కెనాల్ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానంతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం



# ఏఐ అండగా..
# ఆకాశమే హద్దుగా!



- అవకాశాల వినియోగంతో శరవేగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- ప్రతి వందరోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేస్తున్నాం
- పీ-4 విధానాల అమలుతో పేదరిక నిర్మూలనకు కృషి
- శాన్‌ఫ్రాన్సిస్కో పారిశ్రామికవేత్తల సమావేశంలో మంత్రి లోకేష్

శాన్‌ఫ్రాన్సిస్కో(చైతన్యరథం): వై 2 కె బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో ఐటీ శరవేగంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ శీఘ్రగతిన అభివృద్ధి సాధించబోతోందని రాష్ట్ర విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో సమావేశమైన మంత్రి నారా లోకేష్...ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అనుకూలతలు,ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. భారత్‌లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోబోతున్నాయి, పరిపాలనలో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలను అందించేందుకు తాము కృషిచేస్తున్నట్లు తెలిపారు. 4వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేతృత్వంలో తమలాంటి యువనాయకత్వం చురుగ్గా పనిచేస్తోందని, మంత్రివర్గంలో 17 మంది కొత్త వారే ఉన్నారని తెలిపారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యు ఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, బయోఎనర్జీ,ఆక్వా, పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు.రాష్ట్రంలో పారిశ్రామి కాభివృద్ధి ద్వారా పేదరిక నిర్మూలనకు విజనరీ సీఎం చంద్రబాబు నాయుడు సరికొత్త పీ-4విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఏపీ సమగ్రాభివృద్ధికి ప్రతి వందరోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు.

## పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యతతో కూడిన మానవ వనరులను అందించడానికి, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విద్యారంగంలో కూడాసంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. నవీన ఆవిష్కరణల కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ రీసెర్చి సెంట్రిక్‌గా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌కు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాల్లో మార్పులు చేయనున్నట్లు మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రవీణ్ అక్కిరాజు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రామ అక్కిరాజు, విప్రో ప్రెసిడెంట్ నాగేంద్ర బందారు, న్యూటానిక్స్ ప్రెసిడెంట్ రాజీవ్ రామస్వామి, దేవ్ రేవ్ సీఇఓ ధీరజ్ పాండే, గ్లీన్ సంస్థ సీఇఓ అరవింద్ జైన్, నెక్సస్ వెంచర్స్ ఎండీ జిష్ణు భట్టాచార్య, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర, సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ రాగినేని,స్పాన్ ఐఓ సీఇఓ ఆర్ రావు, మిహిరా ఏఐ సీఇఓ రాజా కోడూరి, ఇవాంటి చీఫ్ ప్రొడక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ ముక్కామల, హిటాచీ వంటారా సీటీఓ ఆశిష్ భరత్, గూగుల్ క్లౌడ్ జనరల్ మేనేజర్ సుని పొట్టి,వెస్టర్న్ డిజిటల్ సీఐఓ శేషు తిరుమల, ఈక్వినిక్స్ గ్లోబల్ ఎండీ కెజె జోషి, త్రీడీ గ్లాస్ సొల్యూషన్ సీఇఓ బాబు మందవ, పారిశ్రామికవేత్తలు వంశీ బొప్పన, రాజీవ్ ప్రతాప్, సతీష్ మంత్రిప్రగడ, సతీష్ తాళ్లూరి, తదితరులు పాల్గొన్నారు.





---

### అనంత రోడ్డు ప్రమాదంపై
## సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్య రథం): అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శింగనమల మండలం నాయనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురానికి చెందిన ఆరుగురు ఇస్కాన్ భక్తులు దుర్మరణం చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### సీఎం చంద్రబాబుతో
## ఎంపి కేశినేని శివనాథ్ భేటీ

- సీఎం దృష్టికి ఓల్డ్ రాజరాజేశ్వరిపేట నివాసితుల సమస్య
- లాజిస్టిక్ పార్క్‌కి అవసరమైన స్థలం అంశం ప్రస్తావన



విజయవాడ (చైతన్య రథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం కలిశారు. విజయవాడలోని పలు సమస్యలపై వినతిపత్రాలు అందచేస్తూ సమస్యలను వివరించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ఓల్డ్ రాజరాజేశ్వరిపేట ప్రాంతం రైల్వేశాఖ స్థలంలో నివాసముంటున్న వారిని పక్షంరోజుల్లోగా ఖాళీ చేయాలంటూ రైల్వే అధికారులు చాటింపు వేయించారని... ఇళ్లు కూల్చేస్తారని బాధితులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. తక్షణం కూల్చివేత చర్యలు నిలిపివేసేలా చర్యలు తీసుకుని... సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) కొండపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో లాజిస్టిక్ పార్క్ అభివృద్ధికి ఆసక్తి చూపిన స్థలాన్ని ఎన్‌హెచ్‌ఏఐకి అందించేందుకు ఏపీసీఆర్‌డీఏకు అవసరమైన భూమి అప్పగించాలని ఏపీజెన్‌కోను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

---

## రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోండి

- కార్యకర్తలకు మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపు
- కార్యకర్తల సంక్షేమానికి రూ.కోట్లు ఖర్చుపెట్టిన చరిత్ర టీడీపీది
- కొత్త సభ్యత్వం, పునరుద్ధరణకు వాట్సాప్, ఆన్‌లైన్‌లోనూ సౌకర్యం
- సభ్యత్వంతో రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్య, ఉద్యోగ, ఆరోగ్య సదుపాయం

అమరావతి (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమయింది.. ప్రతిఒక్కరూ రూ.100చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులా రా... పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది.. అని ఎక్స్‌లో లోకేష్ వెల్లడించారు.ప్రతిఒక్కరూ రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా రూ.5లక్షలవరకు ప్రమాద బీమా, కుటుంబసభ్యులకు విద్య, ఉద్యోగ, వైద్య సదుపాయం అందుతుందని వివరించారు.

దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీ చేయని రీతిలో కార్యకర్తల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది అని లోకేష్ పేర్కొన్నారు. సభ్యత్వం తీసుకోండి... తెలుగుదేశంపార్టీ కార్యకర్తనని ఘనంగా చాటండని పిలుపునిచ్చారు.

మన తెలుగుదేశం పార్టీలో నా సభ్యత్వం రెన్యువల్ చేసుకున్నాను. మీరూ చేసుకోండి. వాట్సాప్, టెలిగ్రామ్, టీడీపీ వెబ్‌సైట్ లింక్ క్లిక్ చేస్తే క్షణాల్లో మీ



టీడీపీ సభ్యత్వం రెన్యువల్ అవుతుంది. టీడీపీ సభ్యత్వాన్ని మొబైల్ లేదా కంప్యూటర్‌పై వాట్సాప్ ద్వారా bit.ly/4eK2Lj5 లింక్‌ను ఉపయోగించి పొందవచ్చు. లేదా్ elugudesam.org/membership-2024-26/ వెబ్‌సైట్ లింక్ ద్వారా ఆన్‌లైన్లోనే తీసుకోవచ్చని లోకేష్ వివరించారు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు.

---

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఏపీ బ్యూరోచీఫ్ బాలినేని రామారావు కుమారుడు చంద్రదీప్, యశస్విని వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నవ దంపతులు చంద్రదీప్, యశస్వినిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు.



## ఏపీలో చంద్రబాబు నేతృత్వాన..

# పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్






- సరైన ప్రతిపాదనలతో వస్తే వెనువెంటనే అనుమతులు, ప్రోత్సాహకాలు
- అమెరికన్ సంస్థలకు మంత్రి నారా లోకేష్ పిలుపు
- బోసన్ మోటార్స్ ఇంటిలిజెంట్ లైట్ ఎలక్ట్రికల్ వెహికల్‌ను ఆవిష్కరించిన మంత్రి

శాన్‌ఫ్రాన్సిస్కో(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల, మెరుగైన పరిస్థితులు ఉన్నాయని, అమెరికాలోని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు తమ రాష్ట్రం అన్ని విధాల అనువైనదని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఏపీలోకి పెట్టుబడుల ఆకర్షణ నిమిత్తం అమె రికా పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్.. ఫాల్కన్ ఎక్స్ అనుబంధ సంస్థ బోసన్ మోటార్స్ రూపొందించిన ఇంటిలిజెంట్ ఎలక్ట్రికల్ లైట్ యుటిలిటీ వెహికల్ డ్రైవర్ లెస్ క్యాబిన్ ట్రక్‌ను శాన్‌జోస్ మేయర్ మట్ మహన్, మిల్పిటాస్ మేయర్ కార్మెన్ మోంటనోలతో కలిసి ఆవిష్కరించారు. శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలోని ఆ సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమం లో జెండా ఊపి నూతన వాహనాన్ని అమెరికా మార్కెట్ లోకి విడుదల చేశారు.

అనంతరం బోసన్ సంస్థ కార్యా లయంలో పలువురు పారిశ్రామికవేత్తలు మంత్రి లోకేష్ తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ సంస్థ కార్యకలాపాల విస్తరణకు సంబంధించి ఆన్‌వ్యూ సొల్యూషన్స్ ప్రతినిధి జోయల్.. మంత్రి లోకేష్‌కు వివరించారు.

ఈ సందర్భంగా స్మార్ట్‌సిటీ సొల్యూషన్స్‌కు సంబంధించి రూపొందించిన డెమోను ప్రదర్శించారు. తర్వాత ఫాల్కన్ ఎక్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి తమ సంస్థ సిరిస్ ఏ స్టార్టప్‌లతో వివిధ రంగాల్లో ఆవిర్కరణలకు సిద్ధంగా ఉన్న పోర్ట్ ఫోలియోలను వివరించారు. అనంతరం డిజిసెర్ట్ సీఈఓ అమిత్ సిన్హా.. మంత్రి లోకేష్‌ను కలిసి తమ సంస్థ కార్యకలాపాల గురించి తెలియ జేశారు. డిజిటల్ సర్టిఫికేషన్, భద్రతలకు సంబంధించి డిజిసెర్ట్ సురక్షితమైన ఆన్‌లైన్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆయా సంస్థల అనుబంధ యూనిట్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో విధానం ద్వారా వెనువెంటనే అనుమతులతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని తెలిపారు. ఏపీ సీఎం, విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతృత్వాన రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్ ఏర్పాటు చేశామని లోకేష్ వివరించారు.







చైతన్యరథం

# ఇంధన సర్దుబాటు ఛార్జీల పాపం జగన్‌రెడ్డిదే

- ప్రజల మెడకు ఉరితాళ్లుగా గత ఐదేళ్ల పాపాలు
- జగన్ హయాంలోనే వసూలుకు అనుమతి కోరిన డిస్కంలు
- వాయిదాలు వేస్తూ తాజాగా ఈఆర్సీ నిర్ణయం
- ధ్వజమెత్తిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి: గత ఐదేళ్లలో విద్యుత్ రంగంలో జగన్‌రెడ్డి చేసిన పాపాలే నేడు రాష్ట్ర ప్రజల పాలిట ఉరితాళ్లుగా మారాయని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రస్తుతం ప్రజల మీద విద్యుత్‌చార్జీల భారం పడుతోందని అన్నారు. ప్రజల సొమ్మును జగన్‌రెడ్డి అప్పనంగా తన అస్మదీయులకు దోచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకోసం గత టీడీపీ ప్రభుత్వంలో చేసుకున్న పీపీఏలను జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే రద్దు చేశారని విమర్శించారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరయిన ఏపీ జెన్కోని నిర్వీర్యం చేసి.. ప్రజావసరాల కోసం అనే పేరుతో యథేచ్ఛగా ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో జగన్ సర్కార్ ఎక్కడా పారదర్శకత ప్రదర్శించలేదని మంత్రి గొట్టిపాటి తప్పుబట్టారు. విద్యుత్ కొనుగోళ్లను క్విడ్ ప్రో కో విధానం ద్వారా జరిపి, వచ్చిన సొమ్ము మొత్తం తాడేపల్లి ప్యాలెస్ తరలించారని ఆరోపించారు. కేవలం విద్యుత్ కొనుగోళ్లు మాత్రమే కాకుండాబొగ్గు కొనుగోళ్ల వ్యవహారం అంతా కూడా జగన్‌రెడ్డి, అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రహస్యంగానే నడిపించారని స్పష్టం చేశారు. వీరు అనుసరించిన విద్యుత్ విధానాల పాపమే నేడు ప్రజల మెడలకు సర్దుబాటు చార్జీల ద్వారా చుట్టుకుందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.

### జగన్ దోపిడీ భారం ప్రజలపై..

జగన్ మోహన్‌రెడ్డి బరితెగింపు దోపిడీ కారణంగా గడిచిన ఐదేళ్లలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచినట్లు మంత్రి గొట్టిపాటి ఆరోపించారు.అంతేగాకుండా జగన్‌రెడ్డి చేసిన పాపాల కారణంగా ప్రస్తుతం ఏపీ ప్రజల మీద 2023-24సంవత్సరానికి గాను మరో రూ.11,826.42కోట్ల భారం పడుతున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే ఈ మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేస్తామని ఈఆర్సీని డిస్కంలుకోరినా వాయిదా



వేస్తూ వచ్చారని చెప్పారు.చివరగా 2024మార్చి నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేయాల్సి వస్తే... ఎన్నికల నేపథ్యంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి ఉంటుందని వాయిదాల పర్వం కొనసాగినట్లు స్పష్టం చేశారు. జగన్ మోహన్‌రెడ్డి గద్దె దిగిపోతూ కూడా తాను చేసిన దోపిడీని ప్రజల నుంచి వసూలు చేయాలని ఈఆర్సీని కోరిన విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

### పాపాలు చేసింది కాక నేడు సాక్షిలో విషప్రచారం

గత ప్రభుత్వ హయాంలోనే ప్రజల నుంచి వసూలు చేయాల్సి ఉండగా, నిర్ణయాన్ని వాయిదా వేస్తూ.. చివరికి ఈఆర్సీ కాల పరిమితి ముగుస్తుందనగా సర్దుబాటు ఛార్జీల వసూలుపై ఈ నెలలో నిర్ణయం తీసుకుందని మంత్రి గొట్టిపాటి తప్పుబట్టారు. ఈ కారణంగా జగన్‌రెడ్డి చేసిన అక్రమ వసూళ్లు చంద్రబాబు నాయుడు హయాంలో కట్టాల్సి వస్తోందని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతోనే ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం పడిందని స్పష్టంచేశారు.ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక సాక్షి పత్రిక తప్పుడు కథనాలను ప్రచురిస్తోందని మండిపడ్డారు. పాపాలన్నీ జగన్ అండ్ కో చేసి చంద్రబాబు,కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాపాలకు పరాకాష్ట అయిన సాక్షి పత్రికను అడ్డంపెట్టుకుని తప్పుడు కథనాలను ప్రచురించడం మంచిది కాదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# సమష్టి కృషితో మన్యం జిల్లా అభివృద్ధి

- అధికారులకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపు
- అభివృద్ధిపై శాఖల వారీగా మంత్రి సమీక్ష



పార్వతీపురం(చైతన్యరథం): సమష్టి కృషితో పార్వతీపురం మన్యం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళదామని జిల్లా అధికారులకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన ప్రాంతమని, అధిక శాతం గిరిజనులుండే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించినట్టు చెప్పారు. అందులో భాగంగా ఐటీడీఏలను పునరుద్ధరించి, తద్వారా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఐటీడీఏకు ఒక ఐఏఎస్ అధికారిని నియమించినట్టు ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్న జిల్లా యంత్రాంగానికి, అధికారులకు ఆమె అభినందనలు తెలిపారు. శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో శాఖలవారీగా మంత్రి సంధ్యారాణి సమీక్షాసమావేశం నిర్వహించారు.

### మూతపడ్డ పాఠశాలలు తెరిపించాలి

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి పలు అంశాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. గత రెండేళ్లుగా 10వ తరగతి ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో జిల్లా నిలిచిందని, ఈ ఏడాది కూడా అదేబాటలో నడవాలని ఆమె ఆకాంక్షించారు. ఐఐటీ, ఎన్ఐటీ, ఎంబిబిఎస్‌లో జిల్లా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో సీట్లు సాధించాలనేది తన తపన అని, ఆ దిశగా విద్యలో పలు మార్పులు రావాలని ఆమె పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జిల్లాలో 129 పాఠశాలలు మూతపడ్డాయని,వాటిపై సమగ్రమైన సర్వే చేసి అవసరమైనవాటిన పునఃప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో పాఠశాలలను తెరవేందుకు కృషి చేస్తామని, పాఠశాలలన్నీ సమయపాలన పాటించాలన్నారు.గతంలో వసతిగృహాల విద్యార్థులకు కాస్మోటిక్స్ ఛార్జీలను తల్లి ఖాతాలో జమచేయడం జరిగేదని, ఈ ప్రభుత్వంలో జీసీసీ ద్వారా నేరుగా విద్యార్థులకు కాస్మోటిక్స్ సామగ్రిని స్వయంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల దుస్తులకు ఉతికేందుకు ప్రతీపాఠశాలలో ఒకదోభీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.నాణ్యమైన విద్యతోపాటు ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అందుకోసం మెనూచార్జీలను కూడా పెంచనున్నట్లు ఆమె వివరించారు.

విద్యా విధానంలో సరికొత్త మార్పు లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,అందులో భాగంగా వసతి గృహ విద్యార్థులకు రూ.10కోట్ల వ్యయంతో బెడ్ షీట్, దుప్పటి, కంచం, గిన్నె, ట్రంక్ పెట్టె మొదలైన వాటిని పంపిణీచేసినట్టు చెప్పారు.నవంబర్ 14వ ప్రతి పాఠశాలలో పండగ వాతావరణంలో మెగాపేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.ప్రతీ 10మంది విద్యార్థులకు ఒక మరుగుదొడ్డి వుండాలని, వాటిని దృష్టిలో ఉంచుకోని మరుగు దొడ్లులేని పాఠశాలలను గుర్తించి కొత్తవి నిర్మించాలని ఆదేశించారు.

### వైద్యులు, మందులు అందుబాటులో ఉండాలి

గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ప్రాథమిక ఆరోగ్యా కేంద్రానికి తప్పనిసరిగా వైద్యులు ఉండాలని, లేనిలోట వైద్యులను సర్దుబాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి కోరారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులతో పాటు మందులు కూడా అందుబాటులో ఉండాలని, రోగులు బయటకు వెళ్ళి మందులు కొనుగోలు చేసే పరిస్థితి ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో రక్తహీనత లోపం ఉన్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున, రక్తహీనత నివారణకు చర్యలుచేపట్టాలని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికిఅవసరమైన ఎస్.సి.ఎం.ఇంజక్షన్ అందుబాటులో ఉంచుకోవాలని, వాటికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజురుచేసేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీఇచ్చారు. సాలూరులో నిర్మిస్తున్న 100పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఇటీవలే ప్రభుత్వం రూ.4కోట్ల నిధులను మంజూరు చేసిందని,మిగిలిన పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిచేసి, ప్రారంభానికి సిద్ధం చేయనున్నట్లు ఆమె వివరించారు. కురుపాంలోని ఆసుపత్రికి రూ.40లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందని,సంక్రాంతి నాటికి నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధం కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తంచేసారు. జిల్లా కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరామని, త్వరలో మంజూరు అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రతి గ్రామానికీ తాగునీరు అందించాలి

జిల్లాలోని ప్రతీ గ్రామానికి సురక్షిత తాగునీటిని అందించాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికి 85% గ్రామాల్లో పూర్తిగాను, 5%శాతం పాక్షికంగానూ గ్రామాల్లో తాగునీటిని అందిస్తున్నారని, మిగిలిన 10 శాతం గ్రామాల్లో రానున్న 30 రోజుల్లో పనులు పూర్తిచేయాలని అదేశించారు. చెరువుల అనుసంధానంతో జిల్లాలో సాగునీటి సమస్య లేకుండా చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నీటి పారుదల శాఖ ఇంజనీర్‌ను ఆమె ఆదేశించారు. జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో పంట భూములుండగా, వాటిలో 2లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. తోటపల్లి జలాశయం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా కురుపాం నియోజకవర్గంలోని పంట భూములతో పాటు మిగిలిన భూములకు కూడా సాగునీటిని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ జైకా నిధులతో గతంలో పనులు ప్రారంభించి నిలిచిపోయిన పనులను మరలా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

### అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం

మన్యం జిల్లాలో 2,748 గ్రామాలకు రహదారి సౌకర్యం లేదని, తొలిదశలో 549 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి, దశల వారీగా మిగిలిన పనులను పూర్తిచేయాలన్నారు. గ్రామసభల్లో తీర్మానించిన అన్ని పనులను సంక్రాంతిలోగా పూర్తి చేయాలన్నారు. కుంకీ ఏనుగులతో గ్రామాల్లోని ఏనుగుల సమస్యను పరిష్కరించాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతి పంచాయతీలో బాల విహార్, యువ కేంద్రాలు చేపట్టాలన్నారు.

### ప్రతి మండలంలో అన్న క్యాంటీన్

జిల్లాలోని 2,064 అంగన్వాడీ కేంద్రాలకు గాను 469 కేంద్రాల్లో మరుగుదొడ్ల సదుపాయం లేదని, వెంటనే ఏర్పాటు చేసి, నీటి సదుపాయం కల్పించాలన్నారు. సొంత అంగన్వాడీ భవన నిర్మాణాల కోసం 5 సెంట్ల స్థలాన్ని వీఆర్‌ఓల ద్వారా సేకరించాలని జిల్లా రెవిన్యూ అధికారిని ఆదేశించారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రతీ మండలంలో ఏర్పాటు చేయాలన్నారు.

సీతంపేట ఐటీడీఏ ఎదురుగా ఒక అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్న క్యాంటీన్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సమకూర్చాలన్నారు. భారీ వర్షాల సమయంలో రహదారులు, ఇతర ఆస్తులకు జరిగిన నష్టాలను డ్రోన్ల సహాయంతో గుర్తించి, వాటి మరమ్మతుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

తొలుత జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రగతిని, చేపట్టబోయే కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవ నాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సుందర పార్వతీపురం ఆర్ట్ గ్యాలరీని ప్రారంభించిన మంత్రి

సుందర పార్వతీపురం కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీని మంత్రి గుమ్మడి సంధ్యారాణి శనివారం ప్రారంభించారు. సుందర పార్వతీపురం రూపొందాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతిఒక్కరు ఇందులో భాగస్వామ్యమై జిల్లా వ్యాప్తంగా పరిశుద్ధ వాతావరణం ఏర్పాటు చేయడంతో పాటు సుందరమైన ప్రకృతి సోయగాల పరిసరాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

చైతన్యరథం

# వైసీపీ మూలాలు అవినీతిమయం



- నీచరాజకీయాలే డబ్బుపిచ్చి జగన్ నైజం
- అతి మంచితనం, అతి నిజాయితీ అంటూ సాక్షిలో డబ్బా రాతలు
- 2004లో రూ.1.7 కోట్ల ఆస్తి, నేడు రూ.8 లక్షల కోట్లకు ఎలా పెరిగింది
- ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మండిపాటు

అమరావతి (చైతన్యరథం): అవినీతి పునాదులపై ఏర్పడిన పార్టీ వైసీపీ అయితే, రాష్ట్ర అభివృద్ధి..ప్రజల సంక్షేమమే లక్ష్యంగా దివంగత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారని.. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కీర్తిశేషులు నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న, కష్టాల్లో ఉన్న నాయకులకు తెలుగుదేశం పార్టీ చేతనైన సాయం చేస్తూ అండగా ఉంటుందన్నారు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాం. వాట్సప్, టెలిగ్రామ్ ద్వారా కూడా సభ్యత్వం నమోదు చేసుకోవచ్చు అని పల్లా తెలిపారు.

### ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి

టీడీపీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్ అవినీతికితావు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. కానీ ఇప్పుడున్న కొందరు రాజకీయ నాయకులు డబ్బుల సంపాదనే ధ్యేయంగా రాజకీయం చేస్తున్నారు. వైసీపీ మూలాలు తీసుకుంటే అంతా అవినీతిమయమే. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ రూ.43,000 కోట్లు దోచుకున్నారని సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేశాయి. వైసీపీని అవినీతి మూలాలపై స్థాపించారు. అలాంటి పార్టీలు కచ్చితంగా కూలిపోతాయి. దోచుకున్న ఆస్తుల పంపకంలో దుష్ట సంప్రదాయానికి దిగ జారిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. జగన్ అతి మంచితనం, అతి నిజాయితీ వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని సాక్షి పత్రికలో రాశారు. వాస్తవానికి జగన్‌కి ధన పిచ్చి ఎక్కువ. నీచరాజకీయాలు చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య. 2004నాటికి జగన్ ఆస్తులు రూ.కోటి 73 లక్షలు. ఇప్పుడు ఆయన ఆస్తులు సుమారు రూ.8లక్షల కోట్లు. ఈఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయి?ఇది ప్రజల సొమ్ము కాదా? ఎవరికీ లేని మినహాయింపులు జగన్‌కు ఎలా వస్తున్నాయి? ఇన్ని సంవత్సరాలు ఎలా బెయిల్‌పై బయట ఉన్నారని పల్లా ప్రశ్నించారు.

### జగన్ మోసాలను ప్రజలు తెలుసుకున్నారు

ప్రజల జీవితాలు మార్చడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఉన్నతమైన సిద్ధాంతాలు,విలువలు కలిగిన వ్యక్తులు రాజకీయ పార్టీలను నడపాలి. కేవలం డబ్బులు దోచుకోవడానికి, ప్రజలను మభ్యపెట్టి మళ్లీ అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలను నడపకూడదు. పేదవాడి కళ్లలో సంతోషం చూసేవాడే రాజకీయ నాయకుడు. కోడి కత్తి, వివేకా హత్యపై విషప్రచారం, సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని అబద్ధాలను ప్రచారం చేసి జగన్‌రెడ్డి గతంలో అధికారంలోకి వచ్చాడు. ఈ ఎన్నికల్లో కూడా గులకరాయి డ్రామాతో అధికారంలోకి రావడానికి యత్నించాడు. ఈ డ్రామాలను ప్రజలంతా గమనించారు.ప్రజలను ఒక్కసారే మోసం చేయగలరు. అన్ని సార్లు మోసం చేయలేరు అనే దానికి 2024 ఎన్నికలే నిదర్శనం. జాతీయ మీడియా కూడా ముఖ్యమంత్రుల్లో అత్యధిక ధనవంతుడు జగనే అని తెలిపింది. అంత మొత్తంలో డబ్బులు ఎలా వచ్చాయో జగనే ప్రజలకు సమాధానం చెప్పాలని పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.





# రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటక యాత్రలు

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పుణ్యక్షేత్రాల సందర్శన యాత్రతో శ్రీకారం
- రాజమహేంద్రవరంలో ఆధ్యాత్మిక బస్సుయాత్ర ప్రారంభ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ వెల్లడి
- ప్రతి శనివారం 6 పుణ్య క్షేత్రాలను కలుపుతూ అందుబాటులో బస్సులు
- భక్తుల కోరిక మేరకు ఆదివారం కూడా ఏర్పాటు చేసే యోచన
- అసెంబ్లీలో శాసనసభ్యుల సూచనల మేరకు ఏర్పాటు చేశామన్న మంత్రి దుర్గేష్
- వచ్చే ఏప్రిల్ నుంచి కొత్త టూరిజం పాలసీ

రాజమహేంద్రవరం: రాష్ట్ర పర్యాటకాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలన్న ఉద్దేశంతో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒకరోజు ఆధ్యాత్మిక పర్యటన ప్యాకేజీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం ఉదయం రాజమహేంద్రవరంలోని సరస్వతి ఘాట్ వద్ద ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం దగ్గర ఆధ్యాత్మిక పర్యటన ప్యాకేజీ బస్సును మంత్రి కందుల దుర్గేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఒక రోజు పూర్తి ఆధ్యాత్మిక భావంతో దేవాలయాలను సందర్శించుకుని యాత్రికులు ఇంటికి తిరిగి వెళ్లేలా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తరహా కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. 2025మార్చి నాటికి ప్రస్తుత టూరిజం పాలసీ ముగుస్తుందని ఏప్రిల్ 2025 నుంచి కొత్త టూరిజం పాలసీ అమల్లోకి తీసుకొస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇప్పటికే కొత్త టూరిజం పాలసీకి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేశామని పేర్కొన్నారు. టూరిజం శాఖలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, టూరిజం బోర్డ్, అధికారులు, అన్ని శాఖల సమన్వయంతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి చేస్తామన్నారు.



### ఎమ్మెల్యేల సూచన మేరకు..

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాజా నగరం, రాజమండ్రి, అనపర్తి ఎమ్మెల్యేల సూచనల మేరకు వారాంతంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు, పంచారామ క్షేత్రాలను కలిపేలా ఒక రోజు టూర్ ప్యాకేజీని ప్రవేశపెట్టామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈయాత్రకు వెళ్లే పర్యాటకులకు రాజమండ్రిలోని సరస్వతి ఘాట్ వద్ద ఉన్న ఐఆర్ఓ కార్యాలయం దగ్గర ప్రతి శనివారం బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పర్యాటకానికి ముఖద్వారమైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలుత అత్యంత ప్రసిద్ధి చెందిన కోరుకొండ స్వయం భూ శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి దేవస్థానం, రత్నగిరి కొండపై వెలసిన అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయ దర్శనం, ఆ తర్వాత పితృముక్తి క్షేత్రంగా, పాదగయ తీర్థంగా పేరొందిన పిఠాపురం శ్రీకుక్కుటేశ్వరస్వామి ఆలయం దర్శించిన పిమ్మట విశాలమైన ప్రాకారాలతో, చాళక్యుల శిల్పకళా నైపుణ్యంతో అలరారుతూ పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోటలోని శ్రీచాళుక్య కుమారరామ శ్రీభీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు దర్శించుకుంటారని తెలిపారు. సామర్లకోట దేవాలయంలో మధ్యాహ్నం అన్న ప్రసాదాలు స్వీకరించిన అనంతరం ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శిస్తారన్నారు. ఆ తర్వాత అనపర్తిలోని లక్ష్మీ గణపతి దేవాలయాన్ని, కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని యాత్రికులు సందర్శించేలా, తదుపరి పుష్కర్ ఘాట్‌లో గోదావరి హారతి దర్శనంతో ఒక రోజు పుణ్యక్షేత్ర యాత్ర పూర్తి అవుతుందన్నారు. ప్రతి శనివారం ఉదయం 6గంటలకు బస్సు ప్రారంభమై రాత్రి 7.00 గంటలకు రాజమహేంద్రవరంలోని హేవలాక్ బ్రిడ్జి దగ్గర పుష్కర్ ఘాట్‌కు చేరుకుంటుందన్నారు. అక్కడే పవిత్ర గోదావరి నదికి కన్నుల పండువగా ఇచ్చే హారతిని భక్తులు తిలకించేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. కార్యక్రమం పూర్తయిన అనంతరం 7.30 గంటలకు తిరిగి రాజమహేంద్ర వరంలోని ఏపీటీడీసీకి చెందిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం వద్దకు భక్తులను చేరుస్తామన్నారు. ఇంతటితో యాత్ర సమాప్తమవుతుందన్నారు.

### కేంద్రానికి ప్రతిపాదనలు

కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాలతో రాష్ట్రంలో ఎకో,అడ్వెంచర్,వెల్‌నెస్, టెంపుల్ టూరిజంలను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, వీటన్నింటినీ కలిపి టూరిజం సర్క్యూట్లుగా చేసి సత్ఫలితాలు సాధించాలనిభావిస్తున్నామన్నారు.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్ తదితర ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన డీపీఆర్‌లను పంపించామని త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఒక పర్యాటకుడు ఏదైనా పర్యాటక ప్రాంతానికి వస్తే రెండు మూడు రోజులు ఉండేలా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించామన్నారు. ఈ క్రమంలోనే రిసార్ట్‌ల ఏర్పాటు, టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు.

### మూడు శాఖల సమన్వయానికి మంత్రివర్గ ఉపసంఘం

రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధిచేసేందుకు అటవీ, దేవదాయ, పర్యాటకశాఖలను సమన్వయం చేసుకునేలా ఇటీవల కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు అయిందని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. తద్వారా అన్ని శాఖలు ఇంటిగ్రేటెడ్‌గా పనిచేస్తే పర్యాటక అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు దిశా నిర్దేశం చేశారన్నారు. పర్యాటక అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

### పరిశ్రమ హెూదా శుభపరిణామం

సెప్టెంబర్ 27న విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి తెలిపారు. పర్యాటక రంగానికి ఇది శుభ పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో ఒకే ఒక ఇజం ఉంటుంది అదేటూరిజం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలను మంత్రి కందుల దుర్గేష్ గుర్తు చేశారు.

### మరిన్ని బ్లూ ఫ్లాగ్ బీచ్‌లు

గడచిన ఐదేళ్లలో పర్యాటక అభివృద్ధి కుంటుపడిందని,పర్యాటక రంగం తీవ్రంగా నష్టపోయిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు తమ శాయశక్తులా కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఋషికొండ బీచ్ బ్లూ ఫాగ్ బీచ్‌గా సర్టిఫికెట్ పొందిందని దానితోపాటు కాకినాడ బీచ్, సూర్యలంక బీచ్,రామాపురం బీచ్, నెల్లూరు జిల్లాలోని మైపాడు బీచ్‌లను కూడా బ్లూ ఫాగ్ బీచ్‌లుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర టూరిజం బోర్డ్ సభ్యులు గంటా స్వరూపదేవి, వాసిరెడ్డి రాంబాబు, టూరిజం ఆర్డీవి స్వామినాయుడు, యాత్రికులు పాల్గొన్నారు.

# జగన్ నైజం దేశమంతటికీ తెలిసింది

- తల్లి, కొడుకుల మధ్య ఆస్తుల ఎంఓయూనా..
- మంత్రి నిమ్మల రామానాయుడు విసుర్లు
- ఆ కుటుంబ వివాదంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం టీడీపీకి లేదని స్పష్టీకరణ
- ఉచిత ఇసుకలో నేతల జోక్యం వద్దని హితవు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం టీడీపీకి లేదని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్ క్యారెక్టర్ ఎంటో దేశమంతా అర్థమైందన్నారు. తల్లికి,కుమారుడికి మధ్య ఆస్తుల ఎంఓయూ ఉంటుందని దేశానికి తొలిసారిగా తెలిసిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఉచిత ఇసుక అమల్లో సమస్యలు గుర్తించామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ సమస్యలపై శనివారం అధికారులతో జరిపిన సమావేశంలో చర్చించామని తెలిపారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఓపెన్ ఇసుక రీచ్‌ల్లో వారం రోజుల్లో ఇసుక తవ్వకాలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. వైసీపీ పాలనలో టన్ను ఇసుక రూ.625ఉంటే ప్రస్తుతం రూ.215కే అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. ఉచిత ఇసుక పంపిణీలో స్థానిక నేతలెవరూ జోక్యం చేసుకోవద్దు. ఇసుక సరఫరాలో అక్రమాలకు పాల్పడే నేతలపై కఠిన చర్యలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించా రు. వైసీపీ పాలనలో ఆపార్టీ నేతలు కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారు. విద్యుత్‌ను అధిక రేట్లకు కొనుగోలు చేసి ప్రజలపై భారం మోపారని మంత్రి నిమ్మల విమర్శించారు.



### సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ కార్యకర్తలకు అండగా నిలబడ్డారు. వారి శ్రేయస్సుకోసం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేవలం రూ.100 కడితే రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకూ ప్రమాద బీమా అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మందితో సభ్యత్వం చేయించే దిశగా నేతలు, కార్యకర్తలు కష్టపడాలి.పాడైన రోడ్లకు మూడునెలల్లోనే మరమ్మతులు పూర్తి చేయాలని నిర్ణయించామని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌లకు పూర్వ వైభవం తీసుకువస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలి

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. నవంబర్ 6వతేదీ లోగా ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులకు కీలక సూచనలు చేశారు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 70 నియోజకవర్గాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి.ఎన్డీయే అభ్యర్థులను గెలిపించేందుకు కూటమి శ్రేణులు కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీ నేతలంతా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి.అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడినట్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ శ్రమించాలి.సాగునీటి సంఘాల ఎన్నికల్లోనూ మనదే విజయం కావాలి. ఇందుకు ప్రతిఒక్కరూ నిర్లక్ష్యంవహించకుండా క్షేత్రస్థాయిలో పని చేయాలని మంత్రి నిమ్మల పిలుపు ఇచ్చారు.

# తెలుగు ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధే టీడీపీ లక్ష్యం

- దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాజకీయ దురంధరుడు చంద్రబాబు
- గిరిజన ద్రోహిగా ప్రత్యేక అధ్యాయం లిఖించుకున్న సైకో జగన్‌రెడ్డి
- ధ్వజమెత్తిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి ప్రసాద్

అమరావతి (చైతన్యరథం): రాజ్యాంగ మూల సూత్రాలైన ప్రజల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తోందని, ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలన్న సమున్నత విలువలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా కష్టపడుతున్నారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరిప్రసాద్ తెలిపారు. తెలుగు ప్రజలకు నాడు.. నేడు దశ, దిశ నిర్దేశించి వారి పురోభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పాటుపడుతోందని శ్లాఘించారు. తెలుగువాడు ప్రధానమంత్రి అవ్వాలన్న ఉద్దేశంతో పార్టీలు వేరైనా నాటి నంద్యాల ఉపఎన్నికల్లో పీవీ నరసింహారావుపై పోటీకి నిలబెట్టకుండా తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిశల చాటిన నాయకుడు అన్న నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. అన్న నందమూరి ఆశయాలను కొనసాగిస్తూ పేదల పక్షపాతిగా, వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలని నేడు చంద్రబాబునాయుడు పీ-4 విధానాన్ని తీసుకొస్తున్నారన్నారు.



### అభివృద్ధి పరుగులు

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా యుగపురుషుడు లాంటి ఏపీజే అబ్దుల్ కలామ్‌ని రాష్ట్రపతిగా సిఫార్సు చేసి చంద్రబాబునాయుడు నాయకత్వ ప్రతిభ చూపించారు. తెలుగువాడు జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. అనేకమంది మేధావులను నాయకులను ఎంపీలుగా, కేంద్ర మంత్రులుగా అందించి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన పార్టీ టీడీపీ. అలాంటి తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం నేడు అధికారంలో ఉంది. అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రం నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను రాష్ట్రానికి రప్పిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయల రుణాన్ని ప్రపంచ బ్యాంక్ ద్వారా సమీకరించి ఆ రుణాన్ని కేంద్రమే భరించే విధంగా చంద్రబాబు ఒప్పించారు. చెన్నై, హైదరాబాద్,ముంబై, బెంగళూరు,తదితర ప్రధాన నగరాలతో ప్రజారాజధాని అమరావతికి కనెక్టివిటీ పెంచేలా రైల్వే మార్గాలను అనుసంధించడానికి సుమారు రూ.2,500కోట్ల రూపాయల నిధులను కేటాయించి తక్షణం పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవడం చంద్రబాబు సమర్థతను తెలియజేస్తోంది. పోలవరం ప్రాజెక్టుకి కేంద్రం ద్వారా సుమారు రూ.1,200కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించి ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. తెలుగు దేశం పార్టీ గతంలో అధికారంలో ఉండగా అక్కడ నిర్వాసిత గిరిజనులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ద్వారా సొమ్ము అందించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరూపాయి కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసిత గిరిజనులకు అందించలేదు. కేంద్రం విడుదల చేసిన నిధులను అప్పటి వైసీపీ ప్రభుత్వం దారి మళ్ళించి నిర్వాసిత గిరిజనులకు అన్యాయం చేసిందంటూ నరహరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### గిరిజన ద్రోహి జగన్ రెడ్డి

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నరకాసురుడిలా గిరిజనులను హింసించి వారి హక్కులను, నిధులను దోచుకున్న దుర్మార్గుడు జగన్‌రెడ్డి. తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబునాయుడు గిరిజనులపై మమకారంతో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కేటాయించి అమలుపరిస్తే, తరువాత అధికారంలోకి వచ్చి వాటిని దారి మళ్లించిన గిరిజన ద్రోహి జగన్మోహన్‌రెడ్డి. ఎస్టీలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ పథకాలను గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు రూపొందిస్తే వాటిని జగన్‌రెడ్డి నిర్దాక్షిణ్యంగా రద్దుచేసి గిరిజనుల పొట్ట కొట్టాడు. తద్వారా కొన్ని లక్షల మంది గిరిజనుల జీవితాలు అగమ్యగోచరంగా మారినతరుణంలో తిరిగి సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు 100 రోజుల పాలన రాష్ట్ర గిరిజనులకు ధైర్యం ఇచ్చిందని నరహరి ప్రసాద్ అన్నారు.

## డీజీపీ కుమార్తె వివాహానికి పలువురు మంత్రులు



హైదరాబాద్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తె వివాహానికి రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, ఎస్.సవిత, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, పలు శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, అధికారులు, తదితరులు హాజరయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని సిటాడెల్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం జరిగిన ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు గాయత్రి సొనాక్షి, రుత్విక్ సాయిని మంత్రులు, తదితరులు ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు.

# నందిగం, బోరుగడ్డపై హత్యాయత్నం కేసు

గుంటూరు (చైతన్యరథం): ఇప్పటికే పలు కేసుల్లో అరెస్టయిన వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్, జగన్ మద్దతుదారుడు, రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ప్రస్తుత మంత్రి సత్యకుమార్‌పై గతంలో జరిగిన దాడికి సంబంధించి బీజేపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై తుళ్లూరు పోలీసు స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదైంది. ఇందులో ఏ1గా సురేష్, ఏ2గా బోరుగడ్డ అనిల్‌ను చేర్చారు.

వీరిద్దరిపై బీజేపీ నేతలు ఇటీవల గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న బీజేపీ నేత సత్యకుమార్‌పై గతంలో వైసీపీ నేతలు దాడి చేశారని బీజేపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 2023 మార్చి 31న అమరావతి రైతు ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు సత్యకుమార్, ఇతర నేతలు రాజధాని ప్రాంతానికి వెళ్లారు. అదే సమయంలో అక్కడ మూడు రాజధానుల అనుకూల శిబిరం కూడా నడుస్తోంది. ఆ శిబిరం వద్ద సత్యకుమార్‌పై దాడి జరిగిందని బీజేపీ నేతలు ఫిర్యాదులో పేర్కొన్నారు. అమరావతి రైతులకు మద్దతు ఇస్తావా అంటూ సత్యకుమార్ పై అప్పుడు ఎంపీగా ఉన్న నందిగం సురేష్, ఇతర వైసీపీ నేతలు దాడికి పాల్పడ్డారని పోలీసులకు బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. అసభ్యకరంగా తిడుతూ కర్రలు, రాళ్లతో దాడి చేశారని వెల్లడించారు. ఈ ఘటనలపై సత్యకుమార్ గతంలోనే మంగళగిరి, తుళ్లూరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారని తెలిపారు. తమ ఫిర్యాదుపై నందిగం సురేష్, బోరుగడ్డ అనిల్‌పై కేసు నమోదు చేయాలని గుంటూరు ఎస్పీకి బీజేపీ నేతలు విజ్ఞప్తి చేశారు.

ఇలా ఉంటే టీడీపీ కేంద్ర కార్యాలయంపై 2021లో జరిగిన దాడి కేసులో నందిగం సురేష్ తొలుత అరెస్టు అయ్యారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే అమరావతిలోని వెంకటపాలెం ఎస్సీ కాలనీలో మరియమ్మ అనే మహిళ హత్య కేసులో కూడా అరెస్టయి రిమాండ్‌లో ఉండటంతో నందిగం ఇప్పటి వరకు బయటకురాలేదు. ఈ కేసులో రెండు రోజుల పోలీసు కస్టడీలో విచారణకు కూడా హాజరయ్యారు. మరియమ్మ హత్య కేసులో బెయిల్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో తాజాగా మరో కేసు నమోదయింది.

### భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతుల

# ఆన్‌లైన్ పోర్టల్ వచ్చే 4 వరకు నిలిపివేత

అమరావతి(చైతన్యరథం):భవన నిర్మాణాలు,లేఅవుట్ల ఆన్‌లైన్ అనుమతుల పోర్టల్ ఏపీ డీపీఎంఎస్ సేవలను నవంబర్ 4వ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత తెలిపారు. భవన నిర్మాణాలు, లే అవుట్ల ఆన్‌లైన్ అనుమతుల పోర్టర్‌లో ప్రభుత్వం మార్పులు చేస్తోందన్నారు.

సర్వర్, డేటా బదలాయింపులో భాగంగా కొద్దిరోజుల పాటు సేవలు నిలిపివేస్తున్నారు. ప్రస్తుతం అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో ఉన్న డేటాను స్టేట్ డేటా సెంటర్‌కు బదలాయిస్తున్నారు. ఈ క్రమంలో వెబ్ సైట్‌ను వచ్చే నెల 4వ తేదీ వరకు నిలిపి వేస్తున్నారు. తిరిగి వెబ్‌సైట్ అందుబాటు లోకి వచ్చినతర్వాత భవననిర్మాణ ప్లాన్లు, లేఅవుట్లకు యథావిధిగా ఆన్‌లైన్‌లో అనుమతులు జారీచేస్తారు. ప్రజలు, బిల్డర్లు, డెవలపర్లు, ఇంజినీర్లు ఈ విషయాన్ని గమనించాలని విద్యుల్లత కోరారు.

# మనిషికి ఉండాల్సినవే లేవు!

- మంచితనం, నిజాయితీ మచ్చుకైనా కానరాని జగన్‌రెడ్డి
- సాక్షి పత్రికలో 'ఆణిముత్యం' అంటూ.. తప్పుడు రాతలు
- జగన్ అక్రమ సంపదించిన సొమ్ము రూ.8 లక్షల కోట్లు
- దోపిడీ ఆస్తుల పంపకంలోనూ దుష్ట సాంప్రదాయమే..



క్రూర మనస్తత్వం, అక్రమ ఆస్తులు కూడబెట్టడంపై అత్యంత మక్కువ వైసీపీ నేత జగన్‌రెడ్డికి. తల్లిదండ్రుల ఆస్తులు తోబుట్టువుకు, తల్లికి అందకుండా చేయడం, అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.8లక్షల కోట్ల అక్రమార్జనకు పాల్పడడం, అక్రమార్జన నుండి వేల కోట్లు ఖర్చుపెట్టి కోర్టులను తప్పుదోవ పట్టించి పదేళ్లుగా కోర్టుకు హాజరుకాకుండా బయట తిరగడం, తన అవినీతిని నిలదీసిన వారిపై లేనిపోని ఆరోపణలు చేయడం, వాటిని తిప్పితిప్పి చెప్పి నిజమన్న భ్రమ కలిగించడం జగన్‌రెడ్డి బ్రేదు మార్కు రాజకీయం. ఇన్ని అవలక్షణాలున్న జగన్మోహన్‌రెడ్డికి అతిమంచి తనం, అతినిజాయితీ ఉందని సాక్షి దినపత్రిక, సాక్షి టీవీ విరామం లేకుండా ప్రచారం చేయడం.. మనుషులను పీక్కుతినే దుర్మార్గపు రాకాసిని దేవుడిగా చిత్రీకరించి నమ్మించే ప్రయత్నమే.

దెయ్యాలు వేదాలు వల్లించడంటే ఇంతకు మించిన ఉదాహరణ ఉండక పోవచ్చు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షకోట్ల అవినీతి సంపాదన చేసిన జగన్మోహన్‌రెడ్డి తండ్రి మరణానంతరం పాపంపండి శ్రీకృష్ణ జన్మస్థానంలో 16నెలలు గడిపిన విషయాన్ని ప్రజల మదినుంచి చెరిపేసేందుకు వైసీపీ నాయకులు, బ్లూ మీడియా అహర్నిశలు శ్రమిస్తున్నాయి. కానీ జగన్ రెడ్డి గురించి ఎన్ని అబద్దాలు చెప్పినా, జాకీలు పెట్టి దేవుడిగా చిత్రీకరించాలనుకున్నా.. చరిత్రపుటల్లో జగన్‌కు ఉన్న నీచపు పేజీల్లో ఉన్న అవినీతికి సంబంధించిన అక్షరాలను మాత్రం ఎవరూ చెరిపివేయలేరనే విషయం నగ్న సత్యం.

## ఇదా.. అతిమంచితనం?

అతి నిజాయితీకి జగన్‌రెడ్డి, సాక్షి పత్రిక, బ్లూ మీడియా పర్యాయ పదాలను పరిచయం చేశాయి. వక్రభాష్యాన్ని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయి. వీళ్ల దృష్టిలో అతి నిజాయితీ అంటే... ఎదుటివారి ఆస్తులను అడ్డగోలుగా దోచుకోవడం. ఆస్తులకు సంబంధించిన ఒప్పందాలను అడ్డగోలుగా రద్దు చేయడం. తల్లిదండ్రుల ఆస్తుల్లో తోబుట్టువులకు సమానవాటా ఇవ్వకుండా రోడ్డుకు ఈడ్చి కుటుంబం పరువును మంటగలపడం. ఆస్తుల విషయానికి వస్తే... జన్మనిచ్చిన తల్లి అయినా, తోబుట్టువైనా కోర్టుకు ఈడ్చి కుటుంబం పరువును కోర్టుబోనులో నిలబెట్టడమే అతినిజాయితీ.

తెలుగురాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారిన జగన్ కుటుంబ ఆస్తుల పంపకాల విషయాన్ని నిశితంగా పరిశీలిస్తే.. జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి నాయకుడు అనే పదానికి నూటికి నూరు శాతం అనర్హుడు అని చెప్పాలి. ఇలాంటి వ్యక్తిని ఫ్యాను శ్రేణులు నిస్సిగ్గుగా పొగడటమే కాకుండా... వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి విజయమ్మ, కుమార్తె షర్మిలా రెడ్డి గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ఫిడేల్ వాయించుకోవడం అతిమంచితనమా? తల్లి, చెల్లి గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వారించకుండా ఉంటాడా? సాక్షి పత్రిక, సాక్షి ఛానల్‌లో తల్లి, చెల్లిని ఎండగట్టే కార్యక్రమం మొత్తం జగన్మోహన్ రెడ్డి, భారతీరెడ్డి కనుసన్నల్లో జరుగుతున్నాయని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం కావాలా?

## కుటుంబాన్ని రోడ్డుకీడ్చడమే మంచితనమా?

అతిమంచితనమే జగన్మోహన్‌రెడ్డిని దెబ్బతీస్తోందని సాక్షి పత్రిక పదే పదే కథనాలు రాస్తోంది. వైసీపీ నాయకులు తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఊదరగొడుతున్నారు. అబద్ధాలతో ప్రజల కళ్లుగప్పాలని చూస్తున్నారు. నిజంగానే జగన్‌రెడ్డి ఆణిముత్యమైతే.. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. కుటుంబ వివాదాన్ని కోర్టుకెందుకు తెచ్చాడు? తండ్రికిచ్చిన మాట ఎందుకు తప్పాడు? తన ఇంట్లో ఉండాల్సిన తల్లి, చెల్లి తనకు దూరంగా ప్రక్కరాష్ట్రం వెళ్లి ఎందుకు బ్రతుకుతున్నారు. సొంత పిన్ని, చిన్నాన్న కూతురు వైఎస్ సునీతారెడ్డి జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎందుకు గొంతువిప్పారు? వైఎస్ వివేకానందరెడ్డి కేసును ఎందుకు నీరుగార్చారు? వివేకా హంతకులకు వంతపాడి, వారికి రక్షణగా ఎందుకు నిలబడ్డాడు? 2019 ఎన్నికలకు ముందు నా కొడుకు... నా కొడుకు అని కలవరించిన విజయలక్ష్మి (విజయమ్మ).. జగన్ సీఎం అయిన అతి తక్కువ కాలంలోనే కొడుకును విజయమ్మ ఎందుకు దూరం పెట్టింది? తల్లిని పార్టీ గౌరవాధ్యక్షురాలి పదవి నుండి జగన్ ఎందుకు తప్పించాడు? కొడుకు ముఖ్యమంత్రి అయితే ఆనంద బాష్పాలతో కంటతడి పెట్టిన విజయలక్ష్మి.. అనతి కాలంలోనే జగన్ ముఖ్యమంత్రి ఎందుకు అయ్యాడురా బాబు? అనే పరిస్థితి ఎందుకు వచ్చింది? జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజల్లోకి రావాలంటే పరదాలు కట్టుకుని ఎందుకు తిరిగాడు? ప్రతిపక్షపార్టీ నాయకులపై కక్షసాధింపులకు ఎందుకు పాల్పడ్డారు? ముంబై రాష్ట్రానికి సంబంధించిన నటిని, ఆమె కుటుంబాన్ని ఏపీకి తెచ్చి ఎందుకు ఇబ్బందిపెట్టారు? ఈ విషయంలో ఐపీఎస్ అధికారుల జీవితంతో ఎందుకు చెలగాటం ఆడారు? వారిని కోర్టుల చుట్టూ తిరిగేలా ఎందుకు చేశారు?

## రూ.8 లక్షల దోపిడీయే మంచితనమా?

తన అతిమంచితనం, అతినిజాయితీ వల్ల తనకు సమస్యలు వస్తున్నాయని జగన్ సాక్షి పత్రికలో రాయించుకోవడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా లేదా? జగన్‌లో ఉన్నది ధన పిశాచి, దుష్ట రాజకీయం తప్ప మంచితనం, నిజాయితీ మచ్చుకైనా కానరాదు. జగన్మోహన్‌రెడ్డికి 2004లో ఉన్న ఆస్తులు 1.73కోట్లు మాత్రమే. ఆయేడాది ఆయన చెల్లించిన ఆదాయ పన్ను (ఇన్‌కం ట్యాక్స్) రూ.10 లక్షల లోపు మాత్రమే. కానీ నేడు జగన్మోహన్‌రెడ్డి నేడు ఆస్తులు రూ.8లక్షల కోట్లు. ఇది దోపిడీ కాక సక్రమంగా ఎలా సాధ్యమైందో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పే దమ్ముందా? బహిరంగంగా 16 కంపెనీలకు, రహస్యంగా 50కి పైగా సూట్ కేసు కంపెనీలకు, వేలాది ఎకరాల భూములు, 9 నగరాల్లో అధునాతనమైన ప్యాలెస్‌లకు అధిపతి ఎలా అయ్యాడో నోరు విప్పే దమ్ముందా? జగన్ కేసుల సీబీఐ చార్జిషీటులో రూ.43వేల కోట్ల అవినీతి జరిగిందని పేర్కొనబడింది. జగన్‌పై సీబీఐ 12 చార్జిషీట్లతో పాటు మొత్తం 38 కేసులు రిజిస్టరై వున్నట్టు ఎన్నికల అఫిడవిట్ స్పష్టం చేస్తోంది. అక్రమాస్తుల కేసుల్లో ఏ-1 ముద్దాయిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి 10ఏళ్లుగా బెయిల్‌పై ఎలా ఉన్నాడో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. కోర్టులను తప్పుదారి పట్టిస్తూ బయట తిరుగుతున్నాడు. జయలలిత, లాలూప్రసాద్ యాదవ్, బంగారప్ప, శిబుసోరెన్, ఓంప్రకాశ్ చౌతాలా, మధుకోడా సీఎంలుగా ఉన్నప్పటికీ వారికి లేని మినహాయింపులు జగన్‌రెడ్డి ఎలా మేనేజ్ చేస్తున్నాడో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. రూ.8లక్షల కోట్లకు పైగా అక్రమాస్తులు కలిగిన జగన్.. తన తల్లి, చెల్లికి ఇవ్వాల్సిన పిసరంత ఆస్తిని తిరిగి లాక్కునేందుకు, రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేసేందుకు కోర్టులో కేసులు వేశాడు. కుటుంబ కలహాలు అందరి ఇళ్లలో ఉంటాయంటూ తన దుర్మార్గాన్ని రాష్ట్ర ప్రజలందరికీ అంటకడుతున్నాడు. జగన్‌లాంటి బరితెగించిన కలహాలు, నేరాలు ఏ కుటుంబంలోనూ ఉండవు. చిన్నాన్నను చంపిన నేరస్తులను సమర్థిస్తున్న జగన్ చేష్టలు మరే ఇతర కుటుంబాల్లో లేవు. ఆస్తుల పంపకంలో తల్లిదండ్రులు చెప్పిన దానికి విరుద్ధంగా, చెల్లికి పంగనామాలు పెట్టిన మోసం ఎక్కడా ఉండదు. చెల్లి లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఆమె చంద్రబాబు వదిలిన బాణమంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జగన్ బంగారం మంచిదైతే స్వర్ణకారులేమీ చేయలేరు కదా? చెల్లి, తల్లి, పిన్నమ్మకు న్యాయం చేసి ఉంటే వారెందుకు గడప దాటుతారు? కుటుంబ ఆస్తుల పంపకంలోనూ దుష్ట సంప్రదాయానికి ఒడిగట్టిన జగన్ నాయకుడు ఎలా అవుతాడు?

## భూ దోపిడీ చేయడమే అతిమంచితనమా?

ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉంటుంది. అందుకు విరుద్ధంగా జగన్ రెడ్డి భూదోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారాడు. కొండలు, గుట్టలు, ప్రభుత్వ, ప్రైవేటు భూములతో పాటు బడుగు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములను సైతం బలవంతంగా లాక్కున్నాడు. విలువైన ప్రభుత్వ భూములను కారుచౌకగా కొట్టేయడంతోపాటు వేలాది ఎకరాల భూములను తన బినామీలకు దోచిపెట్టారు.

| కబ్జా చేసిన భూమి వివరాలు | ఎకరాలు |
|---|---|
| ఇండో సోలార్ (జగన్ కుటుంబ బినామీ) | 38,000 |
| విశాఖలో జే గ్యాంగ్ భూ దోపిడీ | 3,000 |
| సరస్వతి పవర్ | 2,000 |
| పెనగలూరు ఎస్టేట్ | 2,000 |
| ఇడుపులపాయ ఎస్టేట్ | 600 |
| వాన్ పిక్‌లో బినామీ భూములు | 28,000 |
| భారతి సిమెంట్ భూములు | 2,037 |
| పర్దిల్లి మురళి (బినామీ, హైదరాబాద్) | 400 |
| వైఎస్ అనిల్‌రెడ్డి(బినామీ, విశాఖ భూములు) | 70 |
| హైదరాబాద్ కె.పి.హెచ్.బి భూములు | 10 |
| మొత్తం | 76,117 |

ఐదేళ్ళ అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి రూ.8లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్‌కు అనుమతులు.. ఇలా ప్రతిదానిలో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయలాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టాడు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోలు, రేషన్ బియ్యంలో సైతం చేతివాటం చూపారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిలోనూ పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు.

| అవినీతి వివరాలు | దోచుకున్న సొమ్ము రూ.లలో |
|---|---|
| లిక్కర్ కమిషన్, అన్ అథరైజ్డ్ సేల్స్ | రూ.1,05,000కోట్లు |
| 22 (ఏ), అసైన్డ్ భూముల కుంభకోణం | రూ.1,00,000కోట్లు |
| ఇండోసోల్ (జగన్ బినామీ) కుంభకోణం | రూ.75,000కోట్లు |
| జి.ఐ.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం | రూ.50,000కోట్లు |
| టీడీఆర్ బాండ్ల కుంభకోణం | రూ.50,000కోట్లు |
| విశాఖ భూముల కుంభకోణం | రూ.40,000కోట్లు |
| ఇసుక దోపిడీ | రూ.60,000కోట్లు |
| ఎర్రచందనం కుంభకోణం | రూ.25,000కోట్లు |
| గ్రావెల్ దోపిడీ | రూ.22,000కోట్లు |
| సిలికా, బీచ్ శాండ్, క్వార్ట్జ్ దోపిడీ | రూ.17,000కోట్లు |
| గంజాయి, డ్రగ్స్ వాటా | రూ.37,000కోట్లు |
| ప్రభుత్వ కొనుగోళ్లలో కమీషన్లు | రూ.16,000కోట్లు |
| కూకట్ పల్లిలో 11 ఎకరాలు,లేపాక్షి భూములు | రూ.15,000కోట్లు |
| స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కొనుగోలు, ఇతరాలు | రూ.15,000కోట్లు |
| కోవిడ్ మందులు, కిట్లు కొనుగోళ్లు | రూ.14,000కోట్లు |
| భారతి సిమెంట్ దోపిడీ | రూ.12,000కోట్లు |
| సరస్వతి పవర్ | రూ.10,000కోట్లు |
| రేషన్ బియ్యం కుంభకోణం | రూ.7,000కోట్లు |
| ఇళ్ల స్థలాల కొనుగోలు కుంభకోణం | రూ.7,000కోట్లు |
| బైజూస్, విద్యాకానుక, నాడు-నేడు | రూ.4,500కోట్లు |
| పోర్టుల్లో అవినీతి | రూ.4,000కోట్లు |
| సాగునీటి ప్రాజెక్టుల్లో కమీషన్లు | రూ.2,500కోట్లు |
| సాక్షికి ప్రకటనల రూపంలో దోపిడీ | రూ.400కోట్లు |
| అమూల్ కమీషన్ | రూ.1,000కోట్లు |
| జే ట్యాక్సులు | రూ.40,000కోట్లు |
| సీబీఐ చార్జిషీట్లలో నిర్ధారించినవి | రూ.43,000కోట్లు |
| సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తులు విలువ | రూ.60,000కోట్లు |
| మొత్తం ఆస్తులు విలువ | రూ.8,32,400కోట్లు |

గురివిందగింజ తన కిందఉన్న నలుపును గ్రహించకుండా.. ఎదుటివారి నలుపు గురించి మాట్లాడడం ఎంత హాస్యాస్పదమో.. జగన్మోహన్ రెడ్డి తన అవినీతి చిట్టాను మరచిపోయి, ఎదుటివారికి తన అవినీతి మరకలను ఆపాదిస్తూ మాట్లాడడం కూడా అంతే హాస్యాస్పదం. జగన్మోహన్ రెడ్డి తన నేరాలు, దోపిడీలు, లూటీలు, కబ్జాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షంపై నోటికొచ్చిన విధంగా ఆరోపణలు చేయడంలో సిద్ధహస్తుడు. ఒక అబద్ధాన్ని 100సార్లు చెప్పి దాన్ని నిజమని నమ్మించడం జగన్ రెడ్డి బ్రేడ్ మార్కు. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి మరోసారి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం కోసం అబద్దాలను నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి విద్రోహశక్తులు. ఇలాంటి వారు రాజకీయాల్లోకి రావడం వల్ల రాష్ట్ర అభివృద్ధి సర్వనాశనం అవుతుందని గత ఐదేళ్ల పాలన నిలువు టద్దంలా కనబడుతుంది. జగన్మోహన్‌రెడ్డి లాంటి వ్యక్తికి నాయకుడు అని పిలిపించుకునే నైతిక హక్కు, అర్హత లేవు.

- మునీంద్ర కొడాలి,
అనలిస్ట్.

# పార్టీ ఉంటేనే.. మనం ఉన్నాం.. అది మర్చిపోవద్దు

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

- సభ్యత్వ నమోదు చేయించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి
- కార్యకర్తలకు కష్టాల్లో అండగా ఉండేది.. తెలుగుదేశం పార్టీ మాత్రమే



రాప్తాడు (చైతన్యరథం): పార్టీ ఉంటేనే మనం ఉన్నామని.. నేను ఎమ్మెల్యేగా గెలిచినా.. మీకు గ్రామాల్లో నాయకులుగా గుర్తింపు ఉన్నా.. అది పార్టీ వలనేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ ముఖ్యనాయకులతో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప సభ్యత్వ నమోదు రెన్యూవల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. గత ఏడాది నియోజకవర్గంలో 38వేల మందితో పార్టీ సభ్యత్వ నమోదు చేయించామని.. ఆ రోజే మన గెలుపు ఖాయమైందన్నారు. ఈ ఏడాది 80వేల మంది సభ్యత్వ నమోదు తీసుకునేలా చూడాలన్నారు. ఇది కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్ల బాధ్యత మాత్రమే కాదని.. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు చొరవ తీసుకుని సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. మొబైల్ ఫోన్స్, కంప్యూటర్ ద్వారా వాట్సాప్, టెలిగ్రామ్ లింక్ ద్వారా ఆన్లైన్‌లో కొత్త సభ్యత్వం తీసుకోవచ్చు, పాత సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవచ్చన్నారు. ముందుగా పార్టీ సభ్యత్వం ఎందుకు తీసుకోవాలి.. తీసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయన్నది వివరించాలన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం పొందవచ్చునే విషయాన్ని తెలియజేయాలన్నారు. అలాగే వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే.. ఇప్పటివరకు రెండేళ్ల పాటు 2లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం ఉండేదని.. ఇప్పుడు అదే వంద రూపాయలతో 5లక్షల వరకు ప్రమాదబీమా పొందవచ్చన్నారు. సభ్యులు మరణిస్తే మట్టి ఖర్చులకోసం 10వేలు తక్షణ సహాయం అందించడమే కాకుండా.. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినా, మరణించినా, వారి పిల్లల చదువులు, ఉద్యోగాలకోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తారన్నారు. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి మండలంలో ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇద్దరు సభ్యులు తో పాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభ్యత నమోదు ఉంటుందన్నారు. నాయకులు మన పార్టీ సానుభూతిపరుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమం నిర్వహించే బాధ్యత తీసుకోవాలన్నారు. గతంలో సభ్యత్వ నమోదు తీసుకున్న వారు రెన్యూవల్ కచ్చితంగా చేయించాలని.. అలా చేయకపోతే కార్డు ద్వారా వచ్చే ప్రయోజనాలు అందవన్నారు. 2022-2024సం లో సభ్యత్వం తీసుకొని మరణించిన 10మందికి ఒక్కొక్కరికి 2లక్షలు ప్రకారం వారి కుటుంబ సభ్యుల బ్యాంక్ అకౌంట్ కి జమ చేయబడ్డాయాని తెలుపుతూ, సభ్యత్వం కార్డుల సమస్య కూడా లేకుండా చర్యలు తీసుకుంటామని అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారని సునీత తెలియజేశారు.

## రెట్టింపు ఉత్సాహంతో వినుకొండలో సభ్యత్వ నమోదు



వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్ ఖాన్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీమ్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వాన్ని తీసుకున్నారు. అనంతరం షమీమ్ ఖాన్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ సభ్యత్వాన్ని పెంచేందుకు విస్తృతంగా ప్రజల్లో తిరిగి పనిచేద్దామన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మార్గనిర్దేశంలో సభ్యత్వ నమోదులో వినుకొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. సభ్యత్వ నమోదు చేయడం వల్ల ప్రాణాపాయం జరిగినట్లయితే రూ.5 లక్షలు, సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే రూ.10 వేలు అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పత్తి పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు జానీబాషా, పీవీ సురేష్ బాబు, గట్టుపల్లి శ్రీనివాసరావు, గోల్డ్ కరీముల్లా, గుంజి కాలింగ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు

### - సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ హరీష్



మండపేట (చైతన్యరథం): దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టీడీపీలో క్రియాశీలక కార్యకర్తలకు గుర్తింపు ఎల్లప్పుడూ వుంటుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. మండపేట టీడీపీ కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సభకు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ... మండపేట నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా పేర్కొన్నారు. ఇక్కడ కష్టపడి పనిచేసే కార్యకర్తల వల్లే పార్టీ అపజయం నిలిచిందన్నారు. ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ టీడీపీ సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ... మండపేట పట్టణంలో ఈ ఎన్నికల్లో తనకు, ఎంపికి 68 శాతం ఓట్లు వచ్చాయని ఇదో రికార్డుగా పేర్కొన్నారు. ఈ ఫలితాల వెనక కార్యకర్తల కష్టం ఉందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని పేర్కొన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదుతో బాటు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు నమోదుకు అవగాహన కల్పించాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయిలో వుండాలని ఆకాంక్షించారు. అనంతరం హరీష్ మాధుర్, ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు ప్రకాష్‌లు సభ్యులుగా చేరి కార్యక్రమం ఆరంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, యరగతపు బాబ్జీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, షేక్ వల్లి జానీ, కుక్కల రామారావు, వాదా ప్రసాదరావు, కాళ్లకూరి శ్రీనివాస్, కొవ్వాడ అప్పన్నబాబు, కౌన్సిలర్లు, టీడీపీ వార్డు ఇన్ ఛార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్సీ ఓటు నమోదు

### వినుకొండలో ఓటర్ నమోదు శిబిరానికి విశేష స్పందన





వినుకొండ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు వినుకొండలో విశేష స్పందన లభిస్తుంది. శనివారం స్థానిక శివయ్య స్తూపం సెంటర్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నాహకంగా ఓటరు జాబితాల తయారీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గడువు నవంబర్ 6వ తేదీతో ముగుస్తుంది. స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. పట్టభద్రులైన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలంతా ఈ ప్రక్రియపై అవగాహన కల్పించి అర్హత ఉన్న వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. స్థానికంగా ఉంటున్న వారితో పాటు ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బయట ఉంటున్న వారికి కూడా ఈ విషయంపై అవగాహన కల్పించి ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్ ఖాన్, సౌదాగర్ జానీబాషా, పీవీ సురేష్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీమ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రరావు, గట్టుపల్లి శ్రీనివాసరావు, శివశక్తి మేనేజర్ జీవి రమణారావు ,గోల్డ్ కరిమల్లా, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో మంత్రాలయం నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలపాలి

### - శ్రేణులకు పిలుపునిచ్చిన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రాఘువేంద్రరెడ్డి



మంత్రాలయం (చైతన్యరథం): మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రాఘువేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి సభ్యత్వ నమోదు ను తీసుకున్న ఆయన... అనంతరం పలువురి చేత సభ్యత్వాలను నమోదు చేయించారు. అనంతరం రాఘువేంద్రరెడ్డి మాట్లాడుతూ... సభ్యత్వం పొందిన కార్యకర్తకు ఇన్సూరెన్స్ ద్వారా ఐదు లక్షల రూపాయల అందజేస్తుందన్నారు. మంత్రాలయ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వన్ని ఎక్కువ మంది కార్యకర్తలకు ఇప్పించి ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఆలాగే వంద రూపాయల సభ్యత్వానికి అయిదు లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని, టీడీపీ సభ్యత్వం తీసుకుంటే మీ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. వైసీపీలో ఇలా కార్యకర్తలకు ఏనాడు బీమా సౌకర్యాన్ని కల్పించలేదని, వేలకోట్లు ఉన్నోళ్లు కూడా ఆస్తుల కోసం రోడ్డెక్కడం విచిత్రంగా ఉందన్నారు. చెల్లిని, తల్లిని ఇంటి నుంచి తరిమేసిన జగన్ నిజాయితీ గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలడోన సర్పంచ్ హనుమంతు,రామకృష్ణ, తిక్కయ్య,మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు గణన గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): 21 వ అఖిల భారత పశు గణన ప్రారంభం సందర్భంగా సంబధిత గోడ పత్రికను పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో పశు గణన కార్యక్రమం ప్రారంభమైందని అందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అక్టోబర్ 25, 2024 నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జరిగే ఈ పశుగణన కార్యక్రమం భవిష్యత్తులో పశు పోషణ రంగంలో పలు పథకాల రూపకల్పనకు, మందులు, టీకాలు, నట్టల నివారణ మందుల లభ్యతకు దోహదం చేస్తుందని తెలిపారు.ఈ పశుగణన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 1.50 కోట్ల కుటుంబాలకు చెందిన పశువుల వివరాలు సేకరించి ఆన్‌లైన్, వెబ్ అప్లికేషన్‌లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బండారు బుల్లితాత, యల్లమెల్లి జగన్మోహన్, రెడ్డి తాతాజీ,వాసంశెట్టి సత్యనారాయణ, రొట్ట రమణ మరియు పశుసంవర్ధక ఉద్యోగులు,పశువైద్యులు పాల్గొన్నారు.

